**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






Telangana సంపుటి:1, సంచిక:237 | volume: 1, Issue:237 | శుక్రవారం 27 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## నల్గొండ అభివృద్ధే లక్ష్యం...



**నల్గొండ:** నల్గొండను విద్యా, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడమే తన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం కనగల్ మండల కేంద్రంలో రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యాభివృద్ధి ద్వారానే పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్" పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. తన సొంత నిధులతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా పలు పాఠశాలలు, కాలేజీలు నిర్మించానని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. విద్య ద్వారా యువతకు మంచి భవిష్యత్తు కల్పించవచ్చని అన్నారు.నల్గొండ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా పనిచేస్తానని మంత్రి తెలిపారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా నిలవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

## అర్బన్ పీహెచ్‌సీకి
### నూతన వైద్య పరికరాల పంపిణీ



**హైదరాబాద్:** సికింద్రాబాద్ పార్లమెంటరి నియోజకవర్గ పరిధిలోని బంజారాహిల్స్ వెంకటేశ్వరనగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన వైద్య పరికరాలను పంపిణీ చేశారు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి. ఈ పరికరాల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్బన్ పీహెచ్‌సీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్యం అందించడం లక్ష్యమని పేర్కొన్నారు. కొత్తగా అందించిన వైద్య పరికరాలు చికిత్సా సేవలను మరింత సమర్థవంతంగా మార్చుతాయని తెలిపారు. అనంతరం ఆరోగ్య కేంద్రం పనితీరును మంత్రి సమీక్షించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు సకాలంలో సేవలు అందేలా చూడాలని సూచించారు.ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ పరికరాల ద్వారా స్థానికులకు త్వరితగతిన పరీక్షలు, చికిత్సలు అందించే అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి ద్వారా ప్రజల ఆరోగ్య స్థితి మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ చర్యలు నగర ప్రాంతాల్లో వైద్య సేవల ప్రమాణాలను పెంచడంలో కీలకంగా మారనున్నాయని అధికారులు వెల్లడించారు.

## హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక నిర్ణయం



**టెహ్రాన్:** హోర్ముజ్ జలసంధి మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. మిత్రదేశాలకు మాత్రమే ఈ మార్గం గుండా నౌకల రవాణాకు అనుమతి ఇస్తామని ప్రకటించింది. తాజాగా మిత్రదేశాలు, శత్రుదేశాల జాబితాను విడుదల చేసి తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించింది. ఇరాన్ విడుదల చేసిన జాబితాలో భారత్, చైనా, రష్యా, పాకిస్తాన్, ఇరాక్ దేశాలను మిత్రదేశాలుగా పేర్కొంది. ఈ దేశాలకు చెందిన నౌకలు హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించేందుకు అనుమతిస్తామని తెలిపింది. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్తో పాటు యుద్ధంలో భాగస్వామ్యమైన కొన్ని గల్ఫ్ దేశాలను శత్రుదేశాలుగా పేర్కొంది. ఈ దేశాలకు చెందిన నౌకలను హోర్ముజ్ జలసంధి గుండా అనుమతించబోమని స్పష్టం చేసింది. యుద్ధ పరిస్థితుల్లో శత్రుదేశాలకు ఎలాంటి సడలింపులు ఉండవని వెల్లడించింది. అయితే మిత్రదేశాల నౌకలు కూడా నిబంధనలు పాటించాల్సిందేనని ఇరాన్ తెలిపింది. పూర్తి సమన్వయం తర్వాతే అనుమతులు ఇస్తామని పేర్కొంది. ఇప్పటికే కొన్ని నౌకలకు అనుమతులు ఇచ్చినట్లు వెల్లడించింది. సంక్షోభం ముగిసిన తర్వాత కూడా ఈ విధానం కొనసాగుతుందని ఇరాన్ స్పష్టం చేసింది.

## వనపర్తిలో బాలికపై దారుణం రాజకీయంగా ఉద్రిక్తత



**వనపర్తి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బాలికపై ఉపాధ్యాయుడు అత్యాచారానికి పాల్పడ్డాడనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. అక్షర స్కూల్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. మైనారిటీకి చెందిన బాలికపై ఈ దారుణం జరిగిందని సమాచారం. ఈ ఘటనపై స్పందించిన బీఆర్ఎస్ నాయకులు పాఠశాలకు వెళ్లి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అయితే, అక్కడికి చేరుకున్న నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రాజకీయంగా పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అరెస్టు చేసిన నాయకులను పరామర్శించారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం చేయాల్సిన సమయంలో నిరసన తెలిపిన వారిని అరెస్టు చేయడం అన్యాయమని మండిపడ్డారు. అఘాయిత్యానికి పాల్పడిన ఉపాధ్యాయుడు, పాఠశాల యాజమాన్యాన్ని కాపాడేందుకు రాజకీయ కుట్ర జరుగుతోందని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి అరెస్టు చేశారని విమర్శించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బీజేపీ, సీపీఎం, సీపీఐ నేతలు కూడా స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయకూడదని నాయకులు అన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఘటనపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

## ఎస్ఐఆర్ ప్రక్రియకు
### రాజకీయ పార్టీల సహకారం అవసరం



**జనగామ:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని వర్గాల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అత్యంత అవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రతి దశలో సమన్వయం ఉంటే ప్రక్రియ వేగవంతంగా పూర్తి అవుతుందని అభిప్రాయపడ్డారు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంల ద్వారా సమాచారాన్ని నమోదు చేసి ఒక ప్రతిని ఓటరుకు అందజేస్తారని చెప్పారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలను మరింత ఖచ్చితంగా రూపొందించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాత విధానాలు అమలవుతాయని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఇది కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీధర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు, రాజకీయ పార్టీలు కలిసి పనిచేస్తే ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## రాత్రి యుద్ధ సన్నద్ధతను పెంచుతున్న సీఐఎస్ఎఫ్



**శిమ్లా:** దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిబ్బంది తమ యుద్ధ సన్నద్ధతను మరింత బలోపేతం చేసుకుంటున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని శిమ్లాలో ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ గ్రూప్ ఆధ్వర్యంలో సీఐఎస్ఎఫ్ సిబ్బందికి రాత్రి వేళల్లో ప్రత్యేక ఫైరింగ్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో తక్కువ కాంతి, దాదాపు కనిపించని పరిస్థితుల్లో లక్ష్యాలను గురి చేసే విధానాలను అభ్యసించారు. వివిధ రకాల ఆయుధాలతో ఖచ్చితంగా కాల్పులు జరిపే నైపుణ్యాలను మెరుగుపర్చడంతో పాటు, ఆధునిక పరికరాల వినియోగంపై కూడా ప్రత్యక్ష అనుభవం పొందారు. వాస్తవ పరిస్థితులను పోలి ఉండేలా ఈ విన్యాసాలను రూపొందించారు.నైట్ ఫైరింగ్ డ్రిల్స్ ద్వారా సిబ్బంది అప్రమత్తత, నిర్ణయ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కఠిన పరిస్థితుల్లో కూడా సమర్థవంతంగా పనిచేయగల నైపుణ్యాలను ఈ విన్యాసాలు అందిస్తున్నాయి. ప్రతి విన్యాసం ద్వారా సిబ్బందిలో ధైర్యం, సమన్వయం, సమయస్ఫూర్తి మరింత బలపడుతున్నాయి. భద్రతా సిబ్బంది ఎప్పుడైనా, ఎక్కడైనా తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండటం అత్యంత అవసరమని అధికారులు స్పష్టం చేశారు. ఈ దిశగా సీఐఎస్ఎఫ్ నిరంతరం శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తోంది. దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్న సీఐఎస్ఎఫ్, సిబ్బందిని అత్యాధునిక శిక్షణతో తీర్చిదిద్దుతోంది. నైట్ ఫైరింగ్ వంటి విన్యాసాలు భద్రతా వ్యవస్థను మరింత బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.ఇలాంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా "ఎల్లప్పుడూ సిద్ధంగా" అనే లక్ష్యంతో సీఐఎస్ఎఫ్ ముందుకు సాగుతోంది. దేశ ప్రజల భద్రత కోసం తమ బాధ్యతలను అత్యంత కట్టుదిట్టంగా నిర్వహిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



**– పశు వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి...**

**జహీరాబాద్, మార్చి 26 (మన వార్త):** గాలి కుంటు వ్యాధి సోకిన పశువులకు తప్పని సరి వ్యాధి నిరోధ టీకాలు వేయించాలని ఝరాసంఘం ప్రాథమిక పశు వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి సంచారం చేస్తూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వ్యాధి సోకిన పశువు బరువు తగ్గుతుందని, గిట్టల్లో పుండ్లు పడడం, చొంగ కార్చడం, పాలు తగ్గించడం లాంటి వ్యాధి లక్షణాలుగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్గోయి గ్రామ లైవ్ స్టాక్ అసిస్టెంట్ సులోచన, ఆసుపత్రి సహాయకులు శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

## అశ్విని ఆసుపత్రి వైద్యులు జి, సత్యనారాయణ స్వామి, కి అరుదైన ప్రశంసా పత్రం

**–ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా కలెక్టర్...**

**ఎల్లారెడ్డిపేట మార్చి 26 :(మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ వివాస్తాపకులు డాక్టర్ జి సత్యనారాయణ స్వామి,సొంత ఖర్చులతో ప్రతి నెల 60 మందికి న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్న వైద్యులు,అభినందించిన జిల్లా కలెక్టర్ ఎల్లారెడ్డిపేట మండలంలో 40 సంవత్సరాల నుండి వైద్య వృత్తిలో రాణిస్తున్న ఎల్లారెడ్డిపేటకు చెందిన అశ్విని హాస్పిటల్ వైద్యులు జి సత్యనారాయణ స్వామి, ను జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ ప్రశంసా పత్రం తో పాటు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. టి.బి విముక్త్ అభియాన్ (కేంద్ర ప్రభుత్వ) పథకం కింద ఎల్లారెడ్డిపేట కు చెందిన అశ్విని ఆసుపత్రి వైద్యులు జి సత్యనారాయణ స్వామి, 60 మంది కి టి.బి వ్యాధి తో బాధపడుతున్న వారికి 4000 రూపాయల విలువచేసే న్యూట్రిషన్ కిట్లను ఆరు నెలల పాటు ఉచితంగా వైద్యులు తమ సొంత ఖర్చులతో అందిస్తుండడంతో అశ్విని ఆసుపత్రి వైద్యులు జి సత్యనారాయణ స్వామి,ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం పట్ల ఎల్లారెడ్డిపేట మాజీ ఉప సర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్,మాజీ జడ్పీటీసీ చీటీ లక్ష్మణ్ రావు , గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్,తిమ్మాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.




## కొండూరి రవీందర్ రావు ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**మన వార్త ప్రతినిధి / గంభీరావుపేట మార్చి 24** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాబార్డ్ చైర్మన్ గా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన కొండూరి రవీందర్ రావు మొట్టమొదటిసారి గంభీరావుపేటకు విచ్చేసిన సందర్భంగా వారిని ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండ రమేష్ ఉపసర్పంచ్ శివంది దేవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు శేరిపిల్లి రాజేందర్ కుడుకల తిరుపతి లు వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్థానిక గ్రామపంచాయతీ సందర్శించిన విద్యార్థిని విద్యార్థులు

**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట మార్చి 25** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్లలో బిఎ చదువుతున్న విద్యార్థులు స్థానిక గ్రామపంచాయతీ నీ దర్శించి గ్రామపంచాయతీ నిర్మాణం అధికార విధులు ఆలయ వనరులు గురించి వివరంగా గ్రామపంచాయతీ ఈవో గారైన వినీల్ రెడ్డి గారి నుండి క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మా నర్సాగౌడ్ గారికి ఈవో వినయ్ రెడ్డి గారికి రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాక ధర్మపురి, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు అనంతరం అర్థశాస్త్ర అధ్యాపకులు బి శ్రీనివాస్ మరి చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న యూనియన్ బ్యాంక్ ని దర్శించి బ్యాంకు మేనేజర్ గారిని సంప్రదించి బ్యాంకు పనితీరు, ఖాతాలు, వివిధ రకాల లోన్లు ప్రత్యేకించి స్టూడెంట్ లోన్ గురించి అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర పర్యటన విద్యార్థుల యొక్క పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష జ్ఞానానికి తోడ్పడుతుందని అధ్యాపకులు తెలియజేశారు

## ఆరవ తరగతిలో ప్రవేశమునకు ఎంట్రెన్స్ పరీక్ష



**ఎల్లారెడ్డిపేట మార్చి 26 : (మన వార్తా ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలోని 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలల్లో 2026 2027 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశమునకు ఎంట్రెన్స్ పరీక్ష ఈ నెల 29 ఆదివారం రోజున ఈఎంఆర్ఎస్ దుమాల గ్రామంలో జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారని ఎంఈఓ గాలి పెల్లి కృష్ణ హరి తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశమునకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు https://tsemrs.telangana.govt.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని తెలియజేశారు.పరీక్షా సమయము ఉదయము 10:30 నుండి 12:30 వరకు జరుగునని, అభ్యర్థులను 9:30 నిమిషాలకు పరీక్ష హాల్లోకి అనుమతించ బడునని దుమాల సెంటర్ కు చెందిన అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని ఎంఈఓ గాలిపెల్లి కృష్ణహరి సూచించారు.పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలి



**–బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ...**

**ఎల్లారెడ్డిపేట మార్చి 26 : (మన వార్తా ప్రతినిధి )** ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో కురిసిన ఆకాల రాళ్ళ వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఒక వైపు యాసంగి సీజన్ లో నీళ్ల కొరతతో సతమతమవుతున్న తరుణంలో ఇటీవల కురిసిన రాళ్ళ వర్షానికి రైతులకు అధిక నష్టం జరిగింది. అని అన్నారు. తక్షణమే ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నష్ట పరిహారం కింద ఎకరానికి 30,000/- ఇచ్చి మండల రైతులను ఆదుకోవాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి శంకర్,దావ ఆంజనేయులు, గొర్రె రాజయ్య, నర్సయ్య, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్లు గారి నర్సయ్య కు సన్మానం



**ఎల్లారెడ్డిపేట మార్చి 26 : (మన వార్తా ప్రతినిధి)**గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఆమెభర్త మల్లు గారి నర్సయ్య , కాంగ్రెస్ పార్టీలో చేరిన శుభ సందర్భంగా తిమ్మాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి తిమ్మాపురం ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు శ్రీనివాస్ ముదిరాజ్, నమలికొండ సత్తయ్య, రాజు, తిరుపతి, రమేష్, ఆంజయ్య , తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## నాటక రంగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి...



**–రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి.....**

**వేములవాడ మార్చి 26 (మన వార్త )**వేములవాడ పట్టణంలోని పద్మశాలి సంఘం మార్కండేయ నగర్ యందు బుధవారం రాత్రి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాట్య కళామండలి గుండన్నపల్లె ,వేములవాడ కళాకారులచే శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జీవిత చరిత్ర నాటకము ముగింపు నాటక ప్రదర్శన కార్యక్రమమునకు విచ్చేసిన తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం ఎఖిల్ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, మాజీ కౌన్సిలర్ గూడూరు మధు, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు ,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్ మరియు నాట్య కళామండలి నిర్వాహకులందరూ కలసి జ్యోతి వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ముగింపు నాటక ప్రదర్శనను ప్రారంభించారు .అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నాటక కళామండలి వారి ప్రదర్శన కార్యక్రమము క్రమం తప్పకుండా నిర్వహించడం చాలా సంతోషం. నాటకరంగ కళాకారులను తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకొని కళాకారులకు జీవనోపాధి కల్పించాలి. ప్రాచీన కళలు కనుమరుగు కాకుండా చూడాలని కోరుచున్నాము. ముఖ్యపాత్రదారులు పుప్పాల దేవయాచార్యులు నారదుడు, వేములవాడ దుర్గయ్య చారి అత్రియముని ,చందనం జగన్ చారి బ్రహ్మ ,పుప్పాల శ్రీనివాసచారి విష్ణు సనుగుల నాగభూషణం ఆనంద భైరవుడు, శానకొండ మల్లేశం చారి భూదేవి ,వేములవాడ శంకరయ్య చారి లక్ష్మీదేవి, మర్రిపల్లి శ్రీనివాసాచారి శంకరుడు ,నేరెళ్ల రవి అచ్చమాంబ వారితోపాటు 20 మంది కళాకారులు గత రెండు రోజుల నుండి తమ అద్భుత నటనలతో కళలకు జీవం పోసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు అన్నారు నాటక రంగ కళాకారులకు, తిలకించిన ప్రేక్షక మహానుభావులందరికీ రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెడ్డి సంఘం అధ్యక్షుడిని సన్మానించిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్



**ఎల్లారెడ్డిపేట మార్చి26: (మన వార్త ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన కుంబాల సుధాకర్ రెడ్డి ని గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ సన్మానించారు. ఆయన వెంట పొన్నాల మణెమ్మ, మర్రి శ్రీనివాస్ రెడ్డి, పాశం దేవా రెడ్డి, రెడ్డి సంఘం మండల మాజీ అధ్యక్షులు గుండాడీ వెంకట్ రెడ్డి, గోగూరి శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు




**బెజ్జంకి, మార్చి26(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవై ఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ నీ బెజ్జంకి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో హామీలో భాగంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం అని చేవెళ్ల డిక్లరేషన్ బహిరంగ సభలో అనేకమైన హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది అని అన్నారు.చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా చేసిన ఈ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, యువజన ఉద్యమాలను అణిచివేయడానికి చేసే ప్రయత్నాలు ఎప్పటికీ విజయవంతం తెలిపారు.

## ఎండ తీవ్రతను తట్టుకునేందుకు గడ్కోల్ గ్రామపంచాయతీ సపాయి కార్మికులకు టోపీల పంపిణీ



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 26** గడ్కోల్ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సపాయి మరియు ఇతర కార్మికుల కోసం ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో టోపీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చర్య చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ మగ్గదు, గడ్కోల్ సర్పంచ్ సంద్ర లత, శంకర్, వార్డ్ నెంబర్ సభ్యుడు హేమంత్ మరియు పంచాయతీ కారోబార్ కార్మికులు పాల్గొన్నారు.గ్రామపంచాయతీ కార్మికులు ప్రతిరోజూ ఎండలో పనిచేస్తున్నందున, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సహాయక చర్యలు చేపట్టడం అవసరమని ఉపసర్పంచ్ పేర్కొన్నారు.

## గ్రామ సంరక్షక దేవత పోచమ్మ తల్లి–మండిపల్

**–పోచమ్మ గుడి నిర్మాణానికి నా వంతు ఆర్థిక సహాయం అందిస్తాను...**

**–RBOL అధినేత బయ్యని శ్రీనివాస్ రెడ్డి ...**

**మనవార్త (26మార్చ్ 2026):**చౌడాపూర్ మండల పరిధిలోని మండిపల్ గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందించే సందర్భంలో బయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామ దేవతలలో ఒక్కరైనా శ్రీ పోచమ్మ తల్లి కి తెలంగాణలోఆశడమాసం మొదలుకొని శ్రావణమాసం చివరివరకు గ్రామానికి ఆడపడుచుగా,సంరక్షక దేవతగా, శీతల జ్వరం వంటి వ్యాధుల నుండి కాపాడే శక్తిస్వరూపిణిగా ,కాళీమాత అంశగా (నల్ల పోచమ్మ) పోచమ్మ తల్లి భక్తులు కొలుస్తారని అన్నారు.భక్తులు బోనాలు,మొలకలు సమర్పించి, వేప కొమ్మలతో పూజలు చేసి, ఆదివారాల్లో మేకలు, కోళ్లతో మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. గ్రామాలను, పిల్లలను రక్షించే తల్లిగా ప్రసిద్ధి గాంచిన దేవతగా పోచమ్మ అమ్మ వారు వెలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట్,మొగులయ్య,యాదయ్య,విజయ్ కుమార్,కుమార్ పాల్గొనడం జరిగింది.



## హుస్నాబాద్ నుండి బెజ్జంకి కీ బస్సు సర్వీస్ ప్రారంభం



**బెజ్జంకి,మార్చి 26(మన వార్త ప్రతినిధి)**ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు హుస్నాబాద్ బస్ స్టేషన్ నుండి బెజ్జంకి కీ బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తున్నట్లు హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి ఉదయం 9 గంటలకు బయలుదేరి వయా మైసంపల్లి, చంచల్ చెరువుపల్లి, కోహెడ మీదుగా బెజ్జంకి 10 గంటల వరకు చేరుకుంటదని తెలిపారు. తిరిగి బెజ్జంకి నుండి ఉదయం 10:10 కీ బయలు దేరి 11:20 గంటల వరకు చేరుకుంటదన్నారు. ఈ యొక్క బస్సు రాకతో కోహెడ, బెజ్జంకి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిరికొండ మండలం పెద్ద వాల్గొట్ గ్రామంలో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు అంగన్వాడి, హెల్త్ సెంటర్లపై సమీక్ష



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 26**సిరికొండ మండలం పెద్ద వాల్గొట్ గ్రామపంచాయతీని ఈరోజు ఎంపీడీవో మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు మరియు సబ్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించి, రికార్డులను సమగ్రంగా తనిఖీ చేశారు. సేవల మెరుగుదలకు సంబంధించి సిబ్బందికి అవసరమైన సూచనలు అందజేశారు.అలాగే పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీవో, లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి మాలవత్ రాజు నాయక్‌కు పనితీరుపై మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ తలకట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.


## విక్రయిస్తే 50,000 జరిమానా పట్టిస్తే 5000 నజరానా...



**చేగుంట మార్చి 26 ( మన వార్త ప్రతినిధి)** గ్రామాలలో మద్యం విక్రయిస్తే యువత చెడిపోతుందని చేసిన కష్టం మద్యానికే ఖర్చు పెట్టడం జరుగుతుందని దీంతో కుటుంబాలలో గొడవలు జరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మక్కరాజుపేట గ్రామ మహిళలు తెలిపారు, చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామంలో గ్రామ సభ నిర్వహించి గ్రామంలో మద్యనిషేధం చేయాలంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు, గ్రామంలో ర్యాలీ నిర్వహించి మద్యం అమ్మే బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి మద్యం విక్రయించకూడదని ఎవరైనా మద్యం విక్రయిస్తే మద్యం సీసాలను పగలగొడతామని దుకాణదారులకు వారు సూచించారు, మద్యం విక్రయిస్తే జరిమానా విధించడం జరుగుతుందని గోడపత్రికలను అతికించారు, గ్రామాల్లో మద్యం విక్రయిస్తే యువత చెడిపోతుందని చేసిన కష్టం మద్యానికే ఖర్చు పెట్టడం జరుగుతుందని ఎవరు కూడా మద్యం విక్రయించకూడదని గ్రామస్తులు అంతా తీర్మానం చేసినట్టు తెలిపారు, గ్రామంలో మద్ది నిషేధంపై చేసిన తీర్మానం కాపీని స్థానిక ఎస్సై చైతన్య కుమార్ రెడ్డికి అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల ఆరోగ్యాలు క్షీణించడంతోపాటు ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని యువత మద్యానికి బానిసై చెడు దారిన పడతారని గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారికి 50 వేల రూపాయల జరిమానా తో పాటు పట్టించిన వారికి 5000 నజరానా ప్రకటించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

## విద్యార్థిని జోగు ప్రణీత విద్యకు భరోసా కల్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి మార్చ్ 26 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తినియోజకవర్గంతోటపల్లి గ్రామానికి చెందిన జోగు ప్రణీత 5వ తరగతి, తండ్రి జోగు బంగారయ్య ప్రమాదవశాత్తుమరణించారు. వారియొక్కపిల్లలువిద్యకుదూరమవుతున్నారనిఉ




ప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా ప్రణతి ఐదో తరగతి చదువుతుంది ఆమె పూర్తి చదువు కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆమె చదివే వరకు ఆమె చదువుకు అయ్యే ఖర్చును పూర్తి బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తీసుకుంటానని గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు నోబెల్ పాఠశాల,కల్వకుర్తిలో ఈ విద్యా సంవత్సరం 5 వ తరగతి ఫీజుని చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు రమణమ్మ సత్యనారాయణ, ఉప సర్పంచ్ కంపిల్లాభీమయ్య,ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోనిగణేష్,పాఠశాలప్రధానోపాధ్యాయులు సలీం. తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**–సర్పంచ్ మఠం రాజ్ కుమార్...**

**జహీరాబాద్, మార్చి 26 (మన వార్త):** గ్రామ ప్రజల, నాయకుల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి



చేస్తామని ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామ సర్పంచ్ మఠం రాజ్ కుమార్ అన్నారు. గురువారం గ్రామ కార్యదర్శి స్వప్న, వార్డు సభ్యులతో కలిసి ఎంజిఎన్ఆర్ఈజీఏ నిధులతో చేపట్టిన 110 మీటర్ల సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మఠం రాజ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ అభివృద్ధికి శ్రాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. తాను సర్పంచ్ గా ఎన్నికైన పక్షం రోజులకే గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యను గుర్తించి, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులతో చర్చించి యంపి నిధులను, గ్రామ పంచాయతీ నిధులను వెచ్చించి గ్రామంలో మూడు బోరు బావులను తవ్వించి ప్రజల మంచినీటి సమస్యను తొలగించమన్నారు. అదే విధంగా గ్రామంలో అవసరమైన చోట హైమాక్స్ వీధి లైట్లు ఏర్పాటు చేశామని, పారిశుధ్య కార్మికులతో రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేస్తూ గ్రామం పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కొరకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు వెళతామన్నారు. రోడ్డు పనులను ప్రారంభించిన వారిలో సర్పంచ్ తోపాటు ఉప సర్పంచ్ వాహబ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేంద్ర, వార్డు సభ్యులు రేణుక రాజు, సంగమేశ్వర్, సుమిత్ర రవి, లాలన్న, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నిజామాబాద్‌లో శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి ర్యాలీలకు కఠిన నియమాలు డీజే, డ్రోన్లపై పూర్తి నిషేధం




**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 26** నిజామాబాద్ జిల్లాలో శ్రీరామ నవమి మరియు హనుమాన్ జయంతి శోభాయాత్రల నిర్వహణపై పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ అధ్యక్షతన కీలక సమన్వయ సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో జరిగిన ఈ సమావేశానికి ర్యాలీ నిర్వాహకులు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ర్యాలీల నిర్వహణలో పాటించాల్సిన నియమ నిబంధనలను పోలీస్ కమిషనర్ వివరించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని, ర్యాలీలు పూర్తిగా ఆధ్యాత్మికంగా నిర్వహించాలని సూచించారు. సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. గత సంవత్సరంలో అనుమతించిన మార్గాల ప్రకారమే ఈ ఏడాది కూడా ర్యాలీలు నిర్వహించాలన్నారు. కొత్త రూట్లకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ర్యాలీ నిర్వాహకులు తప్పనిసరిగా వాలంటీర్లను నియమించి, ముందుగానే వారికి సూచనలు అందించాలన్నారు. డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై పూర్తిగా నిషేధం విధించగా, డ్రోన్ల వినియోగాన్ని కూడా అనుమతించబోమని తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, నిజామాబాద్ టౌన్ ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఇతర పోలీస్ అధికారులు, అలాగే విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఆర్య సమాజ్, హిందూ వాహిని, ఏబీవీపీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చావలి రామరాజు విజయం



**మధిర మార్చి 26( మన వార్త ):** మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చావలి రామరాజు ప్యానల్ విజయం సాధించారు. రామరాజు ప్యానెల్ లో పోటీ చేసిన అధ్యక్ష,ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూడు ప్రధాన పదవులు చావలి రామరాజు ప్యానెల్ కైవాసం చేసుకుంది. మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మొత్తం 39 ఓట్లు పోల్ కాగా, అధ్యక్షులుగా పోటీ చేసిన చావలి రామరాజుకి 24 ఓట్లు, కావూరి రమేష్ కి 15 ఓట్లు వచ్చాయి. తొమ్మిది ఓట్ల మెజార్టీతో రామరాజు అధ్యక్షులుగా గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా పోటీచేసిన కోట జ్ఞానేశ్ కి 25 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి పల్లపోతు కృష్ణ రావుకి 14 ఓట్లు వచ్చాయి. 11 ఓట్ల మెజార్టీతో కోట జ్ఞానేష్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా పోటీ చేసిన సునీతకి 22 ఓట్లు రాగా ఆమె ప్రత్యర్థి భైరవభట్ల వెంకటరమణ కి 17 ఓట్లు వచ్చాయి దీంతో ఆమె ఐదు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## రూ.5 లక్షల్లోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కేవలం మూడు నెలల్లోనే పనులన్నీ పూర్తి




**రాజన్న సిరిసిల్ల, మార్చి –26** ఇల్లు లేని వారి సొంత ఇంటి కల నిజం చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మోడల్ హౌస్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించింది. 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలతో ఇల్లు పూర్తవుతుందని స్పష్టం చేసింది గృహ నిర్మాణ శాఖ. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతోనే నూతన సాంకేతికత, అద్భుతమైన డిజైన్ లో స్లాబ్ తో ఇందిరమ్మ ఇల్లు పక్కాగా నిర్మించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన వారి సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. నిర్దేశించిన 400 నుంచి 600 చదరపు ఫీట్ల వరకు నిర్మించుకోవచ్చని, వారికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడతల్లో నిర్మాణానికి అనుగుణంగా నేరుగా లబ్ధిదారు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేలా ఏర్పాట్లు చేసింది. పేదలకు 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలు ఇల్లు నిర్మించుకునేలా స్పష్టమైన కార్యాచరణ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో గృహ నిర్మాణ శాఖ మోడల్ నిర్మాణాలను జిల్లాలో చేపట్టింది. జిల్లాలో 11 నిర్మాణాలు పూర్తి..గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 11 మోడల్ ఇందిరమ్మ మోడల్ ఇండ్లను 400 చదరపు ఫీట్లలో ఒక ప్రణాళిక ప్రకారం కేవలం మూడు నెలల కాలంలోనే రూ. ఐదు లక్షలతో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఇబ్బందులు దూరం చేసేందుకు కమిటీల సేవలు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మోడల్ హౌస్ లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. ప్రతి మోడల్ హౌస్ లో ఒక హాల్, బెడ్ రూమ్ దానికి అటాచ్డ్ బాత్రూం, అలాగే కిచెన్ సదుపాయాలతో ఇంటిని పూర్తి చేశారు. గోడల నిర్మాణానికి సిమెంటు ఇటుకలు వినియోగించారు. కిటికీలు, దర్వాజలు చెదలు పట్టకుండా చాలా కాలం మన్నికగా ఉండేలా సిమెంటు ఫ్రేములు వినియోగించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారు. ఇంటి నిర్మాణ సామగ్రి, ఇతర ఇబ్బందులను దూరం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఎండాకాలం చల్లగా.. చలికాలం వెచ్చగా ..ఇందిరమ్మ మోడల్ హౌస్ లు ఎండాకాలంలో చల్లగాను.. చలికాలంలో వెచ్చగా ఉండేలా సాంకేతికతను ఉపయోగించారు. స్లాబు నిర్మాణంలో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని వినియోగించారు. ఇందులో సాధారణ ఇళ్లతో పోలిస్తే స్లాబ్ నిర్మాణంలో 40 శాతం ఖర్చు ఆదా అవుతుంది. కాంక్రీట్, ఐరన్ తక్కువగా ఉపయోగిస్తారు. స్లాబ్ చూడడానికి కూడా ఎంతో అందంగా కనిపిస్తుంది. దీర్ఘకాలం పాటు మన్నికగా ఉండేలా..గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలలోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. నాణ్యతలో కూడా ఇలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పూర్తి చేశారు. దీర్ఘకాలం పాటు నిలిచి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయం లోనే ఇంటి నిర్మాణాన్ని చేశారు. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా జిల్లాలోని అర్హులైన వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ఐదు లక్షల తోనే పూర్తిచేసేలా ప్రతి మండల కేంద్రం అలాగే మున్సిపాలిటీలో హౌసింగ్ అధికారులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారు. అర్హులైన వారందరూ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకునే అవకాశం ఉంది.

## జిల్లాలో పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ కొరత లేదు...

**–రెవెన్యూ అదనపు కలెక్టర్ వెనకా రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** జిల్లాలో పెట్రోల్ , డీజిల్ వంట గ్యాస్ (ఎల్ పి జి) కొరత




లేదు భయాందోళన లతో కొనుగోలు చేయవద్దని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి జిల్లాలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం రోజు అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లాలోని సేల్స్ ఆఫీసర్స్ , పెట్రోల్ బంకుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా నో – స్టాక్ బోర్డులు పెట్టకూడదని , ముందస్తు స్టాక్ బుకింగ్ చేసుకోవాలని , స్టాక్ 24 గంటలలో డెలివరీ చేయాలని సేల్స్ ఆఫీసర్లకు సూచించారు. పెట్రోల్ బంకులలో మౌలిక సదు పాయాలు ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా పెట్రోల్ , డీజిల్ లేదా వంట గ్యాస్ (ఎల్పిజి) కొరత లేదని , ఆయిల్ రిఫైనరీల నుండి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా యంత్రాంగం పూర్తిగా , సక్రమంగా పని చేస్తుందన్నారు. జిల్లా ప్రజల రోజువారీ అవసరాలను తీర్చడానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొన్ని పెట్రోల్ బంకులలో తాత్కాలిక "నో స్టాక్" బోర్డులు కనిపించడం , తప్పు వదంతుల వల్ల ప్రజలు ఫానిక్ లో ఇంధనం కొనుగోలు చేయడం వల్లనే జరుగు తుంది. భయం వల్ల ప్రజలు ఒక్కసారిగా ఎక్కువ ఇంధనం కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే 2.5 3 రెట్లు విక్రయాలు పెరిగాయి. పెట్రోల్ లేదా డీజిల్ ను డబ్బాలు / క్యాన్లలో నిల్వ చేయడం పిఈఎస్ఓ నిబంధనలకు విరుద్ధం. ఇది అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చు. అక్రమ నిల్వ , బ్లాక్ మార్కెట్ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాము. ఓఎంసీల అడ్వాన్స్– పేమెంట్ మార్పుల వల్ల స్థానిక డీలర్లకు తాత్కాలిక సమస్యలు మాత్రమే ఏర్పడ్డాయి , సరఫరాలో లోపం లేదు. అదనపు కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి... భయాందోళనలతో ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దు. తమకు అవసరమైనంత మాత్రమే కొనుగోలు చేయండి. ప్రభుత్వ అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను నమ్మకండి / ఇతరులకు పంపకండి.

## రాంపూర్ అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా అక్షరభ్యాసం,సామాజిక వేడుకలువట్టెల సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్



**కల్వకుర్తి.మార్చి 26 మన వార్త ప్రతినిధి.** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోఅంగన్వాడి,1,2కేంద్రాలలో గురువారం చిన్నారులకుఅక్షరాభ్యాసం,సామాజిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ శాంతి రేఖ,సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి సిడిపీఓ శాంతిరేఖ మాట్లాడుతూ..ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని వారు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు పోషకాహారం,ప్రాథమిక విద్య మరియు ఆరోగ్య అవగాహన అందించడం ద్వారా వారి భవిష్యత్తును బలోపేతం చేయడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ..మొట్టమొదటిగా చిన్నారులు అంగన్వాడి కేంద్రాల్లోనే అభ్యాసిస్తారని పిల్లల భవిష్యత్తు అంగన్వాడి టీచర్ల బాధ్యత ఉందని అన్నారు. చిన్నారుల మొదటి మెట్టు అంగన్వాడి కేంద్రం నుండే అభ్యాసం ప్రారంభం అవుతుందని తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు అంగన్వాడి టీచర్లు తీర్చేదిద్దాలని కొనియాడారు. చిన్నారుల సామాజిక వేడుకల ఆనందోత్సాహాలు,కోలహాలతో కొనసాగాయి. చిన్నారులకు అంగన్‌వాడీ సిబ్బంది బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,అంగన్వాడి సూపర్వైజర్ తిరుమల,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పావని,కబీర్ అంగన్వాడి ఉపాధ్యాయులు మాధు పద్మ,పోగుల లక్ష్మీదేవి,ఆయాలు మీసాల సునీత,కాకి నాగమణి, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు పనులను ప్రారంభించిన చెరుకుశ్రీనివాస్ రెడ్డి...



**చేగుంట మార్చి 26 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 30 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టే సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు, రాబోయే రోజుల్లో చేగుంట, వడియారం, రెడ్డి పల్లి, గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన అన్నారు, సార్వత్రిక ఎన్నికల లోపే ప్రతి గల్లీలో డ్రైనేజీ, సిసి రోడ్, లు నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాకే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందివ్వడం జరుగుతుందని, గత బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన తెలిపారు, అనంతరం గ్రామంలోని సమస్యలను సర్పంచ్ స్రవంతి సతీష్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు జిల్లా ఇన్చార్జ్ మంత్రి తో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫిక్, వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సతీష్, నవీన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ తో పాటు పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు ఒంటిపూట బడులు పెట్టాలి

**-మద్దాల ప్రభాకరరావు సీఐటీయూ జిల్లా నాయకులు ...**

**మధిర మార్చి 26( మన వార్త):** ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాలల్లో ఒంటిపూట బడులు ప్రభుత్వశీ నిర్వహిస్తుంది.



కాని అంగన్ వాడి కేంద్రాల్లో ఉండేది అసలే చిన్న పిల్లలు వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి ఎండ తీవ్రత ఉక్కబోత తో అద్దె భవనాల్లో చిన్నచిన్న అంగన్వాడి కేంద్రాలలో ఉండే చిన్న గదుల్లో ఆడుకోవడం, పడుకోవడం చిన్నారులు మరింత అవస్థ పడుతూ సాయంత్రం నాలుగు గంటల వరకు వేడికి తట్టుకోలేక చిన్నారులు అంగన్ వాడి కేంద్రాలలో ఉండలేకపోతున్నారు. ఆ సమయంలో కనీసం ఆ కేంద్రాల్లో చల్లని తాగనీరు కూడా లేకపోవడంతో వేడి నీళ్లు తాగలేక దాహర్తితో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని ప్రతి ఒక్క అంగన్వాడి కేంద్రానికి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు, మౌలిక సదుపాయాలు కల్పించాలని.ఎండ ప్రభావ,అధిక ఉష్ణోగ్రత తీవ్రత అధికంగా ఉండడంతో పిల్లలు ఉక్కపోతకు గురవుతున్నారని. కావున చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖ, ఉన్నతఅధికారులు,ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఒంటిపూట బడి విధానం వెంటనే అమలు చేయాలనీ సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు.

# ఘనంగా ఆయిత పరంజ్యోతి జన్మదిన వేడుకలు...




**చేగుంట మార్చి 26 ( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆయిత పరంజ్యోతి 50 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, జన్మదినోత్సవం సందర్భంగా యువజన సంఘాల సభ్యులు పంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు స్థానిక ఉపసర్పంచ్ రఫిక్, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జించారు శ్రీనివాస్ రెడ్డిలు ఆయనను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా స్థానిక ఉప సర్పంచ్ రఫిక్ మాట్లాడుతూ ఆయిత పరంజ్యోతి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన గొప్ప వ్యక్తి అని ఆయన ముందు ముందు మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో చేగుంట ఉపసర్పంచ్ రఫిక్, వడియారం గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్, తోపాటు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, జర్నలిస్టులు సురేందర్, రఘురాములు, చలపతి, నరేందర్, రఘుపతి, వీరేశం, ఎల్లం, రవీందర్, స్టాలిన్ నర్సింలు, అభిమానులు, మిత్రులు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సకల మనోరథాల సాధనార్థం విశేష హోమం....

**-స్వర్ణగిరి క్షేత్రంలో ఘనంగా వసంత నవరాత్రి మహోత్సవాలు...**

**-స్వర్ణగిరిలో 8వరోజు శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** భూలోక వైకుంఠంగా యాదాద్రి తిరుమల




తిరుపతి గా కీర్తించబడుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవ స్థానంలో వసంత నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నిర్వహించబడుతున్న శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం ఎనిమిదో రోజు భక్తి, వైభవాల సమ్మేళనంగా ఘనంగా కొనసాగినది. ప్రాతః కాలంలో యాగశాలలో వేదపండితుల వేదమంత్ర ఘోషల మధ్య శ్రీమద్రామాయ ణ పారాయణం శ్రద్ధాభక్తులతో నిర్వహించబడినది. అనంతరం జగత్క్షేమం , సర్వలోక మంగళం , భక్తుల సకల మనోరథాల సాధనార్థం విశేష హోమ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించ బడినవి. ఈ దివ్య మహోత్సవాలలో పాల్గొను టకు అనేక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి , యజ్ఞశాలలో జరుగుతున్న పవిత్ర కర్మలను దర్శిస్తూ తమ భక్తిని సమర్పించినారు. వేద ఘోషలు , హోమాగ్ని జ్వాలల మధ్య క్షేత్రం ఆధ్యాత్మిక కాంతితో ప్రకాశించి , భక్తుల హృదయాలలో దైవాను భూతిని నింపుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు అన్నారు.

# డీ లిమిటేషన్లో రామయంపేటలో నియోజకవర్గంగా ప్రకటించాలి...

**-వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు..**

**రామాయంపేట మార్చి 26( మన వార్త ప్రతినిధి )** రామాయంపేటకు పూర్వ వైభవం రావాలంటే మళ్ళీ



నియోజకవర్గశీ కావాలని డిలిమిటేషన్లో రామాయంపేటను నియోజకవర్గం ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాత రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితంధర్ గౌడ్ అన్నారు. రామాయంపేటను డీలిమిటేషన్లో శాసనసభ నియోజకవర్గంగా ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు, అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాతారావు, లు మాట్లాడుతూ రామాయంపేట నియోజకవర్గానికి ఒక చరిత్ర ఉన్నదని 1951 నుండి 2009 వరకు రామాయంపేట నియోజకవర్గ కేంద్రంగా ఉండేదని డిలిమిటేషన్లో రామాయంపేట నియోజకవర్గం తొలగించడం జరిగిందని వెంటనే రామాయంపేటకు పూర్వవైభవం రావాలంటే నియోజకవర్గంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు, శాసనసభ, స్థానాలను పెంచడం జరుగుతుందని కాబట్టి రామాయంపేట ను శాసనసభ నియోజకవర్గంగా ప్రకటించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చౌదరి చరిత, మద్దెల మాధవి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాత రావు, అహ్మద్, హస్నొద్దిన్,మద్దెల రమేష్, సాయి, శ్రీనివాస్, విద్యాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**మధిర మార్చి 26( మన వార్త):** సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు స్కూలు ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్ బేబీ బేబీ,మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొవిన్షియల్ సుపీరియల్ సిస్టర్ సుని చాకో,ఆర్సీఎం చర్చి ఫాదర్ రమేష్, స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ మేరీ థామస్ , పాఠశాల హెచ్ఎం సిస్టర్ ఆన్ బేబీ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి, ప్రైమరీ కోఆర్డినేటర్ సిస్టర్ ఎల్ సి తోమస్, స్కూల్ అకాడమిక్ కోఆర్డినేటర్ వెంకటనారాయణ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమంలో పిల్లలను ఉత్సాహపరచడానికి పిల్లల యొక్క పేరెంట్స్ డాన్స్ వేసి పిల్లలకు సంతోషాన్ని పంచారు.

# వృద్ధ దంపతులపై సుత్తితో దాడి 5 తులాల బంగారం దోపిడీ...



**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్..**

**చిన్న శంకరంపేట మార్చి 26 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో మధ్యాహ్న సమయంలో దోపిడి ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి వృద్ధ దంపతులు అంజయ్య, సావిత్రి నివాసంలోకి ప్రవేశించి సుత్తితో దాడి చేసి, వారి వద్ద ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను దోచుకుని బైక్‌పై పరారయ్యాడు.దాడిలో గాయపడిన దంపతులను స్థానికులు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఘటనపై సమాచారం అందుకున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. దుండగులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ, నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు.అదనపు ఎస్పీ వెంట తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్, సీఐ వెంకట రాజా గౌడ్, ఎసై నారాయణ గౌడ్, తదితరులు ఉన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం కాపర్ వైర్, ఆయిల్ చోరీ...




**చిన్న శంకరం పేట మార్చి 26 ( మన వార్త ప్రతినిధి )** గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ను ధ్వంసం చేసి కాపర్ వైర్, ట్రాన్స్ఫార్మర్ ఆయిల్ ను చోరీ చేసిన సంఘటన మండల పరిధిలోని గవ్వల పల్లి చౌరస్తా సమీపంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది, మండల పరిధిలోని గవ్వలపల్లి చౌరస్తా సమీపంలో వ్యవసాయ బోరు బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కాపర్ వైర్లు, ఆయిల్, చోరీ చేశారు ఈ విషయంపై రైతులు ట్రాన్స్కో అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# జనాభా లెక్కల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి...

**-జనగణనలో తప్పులకు తావులేకుండా చూడాలి...**

**-జిల్లా కలెక్టర్ ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** జనాభా లెక్కంపు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి



ఉండి జనగణనలో తప్పులకు తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ , ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. గురు వారం రోజు జిల్లా కలెక్టర్ , ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జనగణన - 2027 ఫేస్ - 1 గృహాల జాబితా , గృహ గణన ( హెచ్ ఎల్ ఓ) నిర్వహణలో భాగంగా నూతనంగా ఎంపికైన టెక్నికల్ అసిస్టెంట్లు , జనాభా లెక్కల ఛార్జ్ క్లర్క్ లకు చివరి రోజు శిక్షణ తరగతులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని , అలాగే టెక్నికల్ అసిస్టెంట్లు సాంకేతిక పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండా లన్నారు. డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని , అలాగే జన గణన నిబంధనలపై పూర్తి అవగాహనతో తప్పులు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ కంప్యూటర్ లో చేస్తున్న పని విధాన్ని కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు , సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా గణాంక అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సఖీ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్...

**-మహిళల భద్రత సంక్షేమం కోసం మే సఖి సెంటర్ ఏర్పాటు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** జిల్లాలో మహిళల భద్రత , సంక్షేమం కోసం ఏర్పాటు




చేసిన సఖి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. గురువారం రోజు హౌసింగ్ బోర్డ్ లో గల సఖీ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. సఖీ సెంటర్ లో ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసు కున్నారు. సెంటర్‌లో అందిస్తున్న సేవలను పరిశీలించి , బాధిత మహిళలకు అందుతున్న సహాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖీ సెంటర్ కి ఎలాంటి కేసులు వస్తున్నాయని , వచ్చిన కేసులకు ఎలా కౌన్సిలింగ్ ఇస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్ కీలక పాత్ర పోషించాలన్నారు.సఖి సెంటర్‌లో మహిళలకు అందిస్తున్న కౌన్సెలింగ్ , అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించే విధంగా సిబ్బంది పనిచేయాలని అన్నారు . అనంతరం మాస్కుంట నిర్మాణం లో ఉన్న సఖి భవనాన్ని కలెక్టర్ సందర్శించి పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. తర్వాత సింగన్న గూడెంలో నిర్మాణంలో ఉన్న బాల సదనం భవనాన్ని సందర్శించి. పెండింగ్ పనుల అతి త్వరగా పూర్తిచేయించాలని.. టీఎస్ ఈడబ్ల్యూఐసి డీఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు , పంచాయతీరాజ్ ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తీర్మానాలు లేకుండా పనులు వార్డు సభ్యుల ఫిర్యాదు



**కొడిమ్యాల.మార్చి 26. మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల గ్రామ పంచాయితీ పరిధిలో వార్డు సభ్యుల తీర్మానాలు లేకుండానే డబ్బులు విచ్చలవిడిగా డ్రా చేస్తున్నారని వార్డు సభ్యులు ఆరోపించారు . గురువారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభ్యుల సమావేశం అనంతరం పత్రిక ప్రకటన విడుదల చేసారు. గ్రామంలోని మైసమ్మ చెరువు నుండి నాచుపల్లి వెళ్ళేదారిలో బ్రిడ్జి వరకు ఉన్న చిలుక వాగు శుభ్రం చేయడానికి 5 లక్షల 85 వేల రూపాయల డబ్బులను ఎలాంటి తీర్మానాలు లేకుండా డ్రా చేసినట్లు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇక ముందు గ్రామ పంచాయితీ లో ఎలాంటి అబివృద్ధి పనులు చేయాలన్న పంచాయతీ పాలకవర్గ సభ్యులు లేదా టెండర్ ద్వారా పనులు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. తీర్మానాన్ని సర్పంచ్ మరియు ఈఓ వంశీవర్ధన్ కు వినతిపత్రాన్ని అందించినట్లు వార్డు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి గుర్రం నర్సయ్య గౌడ్ .వార్డు సభ్యులు కొలకని మహేందర్. చిట్టిపాక రమేష్,మ్యాక రామ,పర్లపల్లి అఖిల్, రాపర్తి నర్సింగమ్,దుబ్బాక రాదా, రాచకొండ దివ్య,కొండ కృష్ణ వేణి, బోగ గౌతామి,జక్కుల రవి,తదితరులున్నారు.

# అంబేద్కర్ మాల ఆదర్శ సంఘంకు 100 కుర్చీలు వితరణ చేసిన గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్



**ఎల్లారెడ్డిపేట మార్చి 26: (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో అంబేద్కర్ మాల ఆదర్శ సంఘంకు 100 కుర్చీలు వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్, వివరాల్లోకి వెళితే అనుకోకుండా సంఘ భవనానికి చేరుకున్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ సంఘ సభ్యులకు కుర్చీలు లేకపోవడం గమనించి వెంటనే 50 వేల రూపాయలతో 100 కుర్చీలు తెప్పించి,అందరూ సమానమేనని,అందరూ బాగుండాలని మనవత్వాన్ని చాటుకుని కుర్చీలు ఇప్పించడం జరిగింది, సంఘ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేసి గోవర్ధన్ గౌడ్ గారు ఇలాంటి మరెన్నో సేవ కార్యక్రమాలు చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు,ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నీరటి భాను, ఉపాధ్యక్షులు గడ్డం దేవరాజు, కార్యదర్శి నీరటి గోపాల్, క్యాషియర్ గడ్డం సత్యం,జర్నలిస్ట్ బెస్త నరేష్, ముఖ్య సలహాదారులు బత్తుల నర్సింలు, సంఘ సభ్యులు బెస్త దేవచంద్రం,ఏలూరి శ్రీనివాస్, పండుగ సత్యం,గడ్డం శివకుమార్,గడ్డం చిన్న రాములు,గడ్డం నరేష్, నీరటి రాజు, గడ్డి నవీన్, గడ్డి సంతోష్, ఏలూరి హరికృష్ణ, మ్యాదరి మురళి, నీరటి శంకరయ్య, బత్తుల రాజు, దిమ్మటి సత్యం, మరియు సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు, గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు చిదుగు దేవరాజు గౌడ్, సభ్యులు ముషికం కిషన్ గౌడ్,ముష్కం లక్ష్మీనారాయణ,అతికం గంగయ్య,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రాములోరి కళ్యాణ ఆహ్వాన పత్రిక ను ఎస్సై రాహుల్ రెడ్డి కి అందించిన ప్రతినిధి బృందం




**ఎల్లారెడ్డిపేట మార్చి 26 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనంలో శుక్రవారం జరిగే శ్రీరాములోరి కళ్యాణానికి రావాలని ఎస్సే రాహుల్ రెడ్డికి గురువారం భక్త బృందం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు, ప్రతి ఏటా సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల చారి టేబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మాచారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణం కన్నుల పండుగ గా జరుగుతుందని వారు ఎస్సై కి వివరించారు ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో సత్సంగ సదనం భక్త బృందం బండారి బాల్రెడ్డి గుండాడి రామిరెడ్డి ధ్యాపదేవయ్య లున్నారు

## అంగన్వాడీ టీచర్లు సమాజానికి పునాదిరాళ్లు...

**-అసెంబ్లీలో తన గలాన్ని వినిపించిన ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** గురువారం రోజు జరిగిన అసెంబ్లీ



సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అంగన్వాడి టీచర్ల సమస్యల పై తన గళాన్ని వినిపించారు. అంగన్వాడి విభాగంలో సుమారు 70 వేల మంది టీచర్లు , హెల్పర్లు గత 40-50 సంవత్సరాలుగా నిరంతరం సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల భవిష్యత్‌ను నిర్మించడంలో అంగన్వాడి అక్కచెల్లెలు కీలక పాత్ర పోషిస్తున్నారు. పోష కాహారం అందించడం , గర్భిణీ స్త్రీలను సంరక్షించడం వంటి బాధ్యతలతో వారు సమాజానికి బలమైన పునాది వేస్తున్నారు. అంగన్వాడి సిబ్బంది 2014 నుండి 2023 వరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ జీవన స్థితి మెరుగవుతుందని , వేతనాలు పెరుగుతాయని ఆశించారు. కానీ వాస్తవానికి పని భారం పెరిగినప్పటికీ , వేతనాల్లో పెరుగుదల కనిపించలేదు. గతంలో అంగన్వాడి సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం కొద్దిరోజులు సమ్మె కూడా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ సమస్యలు పరిష్కార మవుతాయని అంగన్వాడి సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. అందువల్ల , అంగన్వాడి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మ్యాని ఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అంగన్వాడి సిబ్బందికి నెలకు రూ. 18,000 వేతనం ఇవ్వాలని కోరుతున్నాము. పిఎఫ్ సౌకర్యం కల్పించాలి , ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులను భర్తీ చేయాలి , పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి , రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ సదుపాయం కల్పించాలి , అంగన్వాడి అక్కచెల్లెలు చేస్తున్న సేవలను గుర్తించి , వారికి తగిన గౌరవం , భద్రత , సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని విప్ బీర్ల ఆయిలయ్య కోరారు.


## బిఆర్ఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నిక...



**-గ్రామ ప్రధాన కార్యదర్శిగా మొగిలిపాక బాలకృష్ణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం చిన్న రావులపల్లి గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ నూతన కమిటీని బుధవారం రోజున మజి గ్రామా శాఖ అధ్యక్షుడు వడకల శివ కుమార్ గౌడ్ గ్రామ సర్పంచ్ కొమురె శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్త సమక్షంలో పిజెఆర్ ఫంక్షన్ హాల్లో లో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా , ఉపాధ్యక్షులుగా , ప్రధాన కార్యదర్శిగా మొగిలిపాక బాలకృష్ణ .కోశాధికారిగా , సంయుక్త కార్యదర్శిగా , సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులను కమిటీ సభ్యులను గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ లు శాలువాలతో సన్మానించి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కార్యకర్తలు తదితరాలు పాల్గొన్నారు.

## ఘనంగా మూడు గుళ్ళ ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలు



**-ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్ణాటక రాష్ట్రంలోని బసవ కళ్యాణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి...**

**ఎల్లారెడ్డిపేట మార్చి 26 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొళ్ళపల్లి లోని శ్రీ భక్తాంజనేయ స్వామి శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సహిత నవగ్రహాల పూజ యమధర్మరాజు స్వామి మూడు గుళ్ళ ఆలయ 25 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి,చండీ హవనం పంచసూత్ర హవనం రుద్ర హవనం కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రాచర్ల విద్యాసాగర్ శర్మ ఆలయ ప్రధాన పూజారి కృష్ణమాచారి ఆధ్వర్యంలో సంపత్ శర్మ రామకృష్ణ శర్మ లు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, ఈ పూజ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు బొల్లు మల్లయ్య యాదవ్ పద్మ ఐదుగురు జంటలు పాల్గొన్నాయి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్ణాటక రాష్ట్రంలోని బసవ కళ్యాణం విద్యాపీఠాదిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి వారు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం గురించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తకోటికి అనుగ్రహ భాషణం చేశారు , అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది ,

## పోరాట యోధుడు ధర్మం బిక్షం సేవలు చిరస్మరణీయం..





**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** పేద బడుగు బలహీన వర్గాల పోరాట యోధుడు గీత కార్మికుల జన బాంధవుడు బొమ్మగాని ధర్మం బిక్షం సేవలు చిరస్మరణీయమని , అయన విగ్రహాన్ని ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై పెట్టి ఆయన జీవిత చరిత్రను పాఠ్యాం శాలలో చేర్చి భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని గీతా పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బిలగాని సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున భువనగిరి పట్టణ సిపిఐ జిల్లా కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ గీతా పనివారాల సంఘం జాతీయ వ్యవస్థాపన అధ్యక్షులు కీ.శే. కామ్రేడ్ బొమ్మగాని ధర్మం బిక్షం 15వ వర్ధంతి సందర్బంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన గీతా పని వారిలా సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ బాధ్యులు బోలగాని సత్యనారాయణ అనంతరం మాట్లాడుతూ 3సార్లు శాసన సభ్యులుగా 2సార్లు పార్లమెంట్ సభ్యునిగా పనిచేసి గీసే వారిదే చెట్టు దున్నేవానిదే భూమి నినాదంతో ఆరంభమైన ఆయన పోరాటం హర్రాజు విధానం రద్దు మద్యపానం నిషేధం నుంచి కల్లును మినహాయింపు చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమి , గీత వృత్తిని పరిశ్రమగా నెలకొల్పాలని , ప్రమాదంలో మరణించిన గీత కార్మికుల కుటుంబానికి 5 లక్షలు ఇవ్వాలని వంటి అనేక సమస్యలపై ప్రజాక్షేత్రంలో అసెంబ్లీలో పార్లమెంట్లో తన గళాన్ని వినిపించి విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. గీత వృత్తి పెన్షన్ను 2000 నుంచి 5000 కు పెంచాలని పెండింగ్లో ఉన్న ఎక్సగ్రేషియా వెంటనే చెల్లించాలని , గీత కార్మికులకు మోపేడ్ వాహనాలు , స్టీపి మోపులను ఇవ్వాలని , భువనగిరి మండలం నందనం గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నీరస పరిశ్రమ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని 5 లక్షలు ఉన్న ఎక్స్రేషియా ను 10 లక్షల కు పెంచాలని , గీత కార్మికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి 3 వేల కోట్ల నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ , జిల్లా కమిటీ సభ్యులు గాదెగాని మాణిక్యం , ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు , సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ , నాయకులు సామల భాస్కర్ , బద్దం వెంకట్ రెడ్డి , పిన్నం జగన్ , ఎండి బాబా , మామిండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట రెడ్డి సంఘం అధ్యక్షులుగా కుంభాల సుధాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రోటి క్లాస్మెంట్స్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు



**ఎల్లారెడ్డిపేట మార్చి 26 :(మన వార్తా ప్రతినిధి )**ఎల్లారెడ్డిపేట పట్టణ కేంద్రంలోని ఇటీవల రెడ్డి సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నటువంటి కుంభాల సుధాకర్ రెడ్డి నీ ఘనంగా శాలువా కప్పి మిఠాయిలు తినిపించి సన్మానించారు మాతో కలిసి చదువుకున్న మా చిన్నప్పటి ఆత్మీయ మిత్రుడు, చేయూత మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట్ మండల రెడ్డి సంఘం అధ్యక్షులుగా ఎన్నిక కావడం మాకు ఎంతో గర్వకారణం.ఈ సందర్భంగా మిత్రులు అందరూ కలిసి ఆయనను షాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది.సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, నాయకత్వ లక్షణాలు ఇలాగే మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు పదవ తరగతి బ్యాచ్ 1996-1997

## డి-82 కేఎల్ఐ కాలువపై వంతెన నిర్మించాలి సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



**కల్వకుర్తి మార్చ్ 26మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల పరిధిలోని లక్ష్మీపురం రైతులు బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వెల్దండ గ్రామ పంచాయతీ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేఎల్ఐ కాలువపై కల్వర్టు నిర్మాణానికి వినతి పత్రం అందించారు.అనంతరం సర్పంచి మాట్లాడుతూ కాలువ పై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చూస్తానని హామీ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు రేవల్లి రంగయ్య, బొక్కల శ్రీనివాస్ , మిరియాల యాదయ్య, కాళ్ల బాలస్వామి, ఏకుల వెంకటేష్ ,బొక్కల లక్ష్మయ్య, జంగిలి బలరాం, జంగిలి రవి,వెంకటేష్ , యాదయ్య, శేఖర్ , శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ రాచాలపల్లి ప్రాథమిక పాఠశాలలో వాటర్ ఫిల్టర్ మెషీన్ ఏర్పాటు



**కల్వకుర్తి మార్చి 26 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోనిరాచలపల్లి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలోవిద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుద్ధి చేసే తాగునీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది విద్యార్థులు శుద్ధి కాని నీటిని తాగడం వల్ల అనేక రకాల వ్యాధులకుగురవుతున్నారు. ఈ సమస్యను తగ్గించడానికి మిత్ర ఫౌండేషన్ ముందడుగు వేసి,ఈ వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను అందించడం గొప్ప సేవగా నిలిచింది.ఈ సందర్భంగా మాట్లాడిన ఫౌండేషన్ సభ్యులుప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండాలి, చదువులో ముందుకు రావాలి అంటే ప్రాథమిక అవసరాలుఅయినశుభ్రమైననీరుఅందుబాటులో ఉండాలి. అదే మా లక్ష్యంఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షుడు కుకుడాల శ్రీకాంత్ నేత , గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ , ఉపాధ్యాయ బృందం, మిత్ర సభ్యులు , గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## మున్సిపల్ కమిషనర్లతో బడ్జెట్ పై అదనపు కలెక్టర్ సమీక్ష...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ. భాస్కర్ రావు జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల మున్సిపల్ కమిషనర్లతో బడ్జెట్ పై గురువారం రోజు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేకంగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ కు , అభి వృద్ధి పనులు , నిర్వహణ పనులు , వేతనాలకు తదితర ఇతర అంశాలన్నింటికీ బడ్జెట్ను కేటాయించాలని , అంతే కాకుండా జిల్లాలోని అన్ని పురపాలక సంఘాలలో కౌన్సిల్ ను సంప్రదించి ఇట్టి బడ్జెట్ సమావేశాలను నిర్వహించి ఉన్నతాధి కారులకు తగు నివేదికలు పంపియవలసిందిగా అందరు కమిషనర్లను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పురపాలక సంఘ కమిషనర్లు , మేనేజర్లు , అకౌంటెంట్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగిసిన ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర మహాసభ సిరికొండకు కీలక పదవులు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 26**కామారెడ్డి కేంద్రంలో మార్చి 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలు ఉత్సాహపూరితంగా ముగిశాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈ రమేష్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ మహాసభల్లో సిరికొండ మండలానికి చెందిన ముగ్గురికి రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కాయి. గడ్కోల్ గ్రామానికి చెందిన పి. రామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అదే గ్రామానికి చెందిన బి. కిషోర్ కార్యవర్గ సభ్యుడిగా, రావుట గ్రామానికి చెందిన ఈ రమేష్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైనట్లు తెలిపారు.సంఘం ఏర్పాటైనప్పటి నుంచి రాష్ట్రం, జిల్లా, మండల స్థాయిల్లో వ్యవసాయ కూలీల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడం, సంఘాన్ని బలోపేతం చేయడంలో క్రియాశీలకంగా పనిచేయడం వల్ల వీరికి ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా పి. రామకృష్ణ గత 30 సంవత్సరాలుగా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తనదైన ముద్ర వేశారని వివరించారు.భూపోరాటాలు, ప్రజా సమస్యలపై జరిగిన అనేక ఉద్యమాల్లో ఈ ముగ్గురు నాయకులు అంకితభావంతో పాల్గొని సంఘ అభివృద్ధికి కృషి చేయడంతో రాష్ట్ర నాయకత్వంలోకి ఎంపికయ్యారని రమేష్ తెలిపారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 112మంది మందు బాబులకు జరిమానాలు:సి.ఐ వీరప్రసాద్..




**వేములవాడ మార్చి 26 (మన వార్త )**వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 112 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా 86 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 26 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్సై. రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్సై.రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం...



**వేములవాడ మార్చి 26 (మన వార్త )**స్తంభంపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ గురూజీ డాక్టర్ దేవదాస్ తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే ఈ పవిత్ర వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దివ్య దర్శనం పొందాలని కోరారు. ఈ కల్యాణ మహోత్సవం సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల వివాహ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అలాగే భక్తులకు , ప్రత్యేక పూజలు, హారతులు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. సీతారాముల కల్యాణం భక్తి, ఆనందం నింపే పవిత్ర ఉత్సవంగా భావించబడుతుంది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

## వరి పంటకు ట్యాంకర్ ద్వారా నీరు అందిస్తున్న రైతు...



**చిన్నశంకరంపేట మార్చి 26( మన వార్త ప్రతినిధి)** భూ గర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతుల పంట పొలాలు ఎండుముఖం పట్టాయి. దీంతో ఓ రైతు పంటకు ట్యాంకర్ ద్వారా నిరంధిస్తున్నారు . చిన్న శంకరంపేట మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన రైతు లక్ష్మణ్ చందాపూర్ గ్రామ శివారులో తనకు రెండు ఎకరాల భూమి ఉంది ఆ భూమిలో వరి పంట వేశాడు. వచ్చే కరెంటు ఉదయం, రాత్రి కలిపి రావడంతో వరి పంట కాస్త ఎండు ముఖం పట్టింది. ఇప్పటికే పంట పొట్ట దశకు రావడంతో రైతు పంటకు నీరు సరిపోక, నీటి ట్యాంకర్ ద్వారా పంట పొలానికి నీళ్లు అందిస్తున్నాడు. బోర్ బావుల్లో నీరు రాకపోవడం తో సాగు చేసిన పంట ఎండిపోయే దశకు చేరుకుంది. చేసేది లేక పంటను రక్షించుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. అదనపు పెట్టుబడి భారంతో తీవ్రంగా నష్టపోతున్నామని, రైతు తెలిపారు .

## భారతదేశానికి రాజ్యాంగం ఒక్కటే శరణ్యం

**-అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు...**



**మొయినాబాద్ మార్చ్ 26:మన వార్త ప్రతినిధి** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాష్ట్ర రాజ్యాగానికి భారతదేశానికి ఒక్కటే శరణ్యమని జాతీయ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్ అన్నారు. బుధవారం పఠాన్ చెరువు అంబేద్కర్ భవనంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహా మహా సామ్రాట్ అశోక చక్రవర్తి 2330వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా అశోక చక్రవర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాదరం వినయ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, పాల్గొని మాట్లాడుతూ అశోక చక్రవర్తి కాలంలో సుపరిపాలన శాంతి సంరక్షణ అనేక రంగాల్లో అద్భుతమైన ఫలితాలను సాధించి రాజ్యాంగాన్ని సుభిక్షంగా 42 సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలన చేసిన ఏకైక చక్రవర్తి ప్రపంచంలోనే పేరుగాంచిన బోధ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసిన మహా సామ్రాట్ అశోక చక్రవర్తి అని మన అశోకుని జీవితాన్ని నేటి పాలకులకు ప్రజలకు తెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు తెలిపారు.

## శ్రీ బీరమయ్య జాతరకు ముమ్మర ఏర్పాట్లు

**వాజేడు మార్చి 26 మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామం పరిధిలో తెలంగాణ,ఛత్తీస్గడ్ సరిహద్దు లోటపేటగండిలో వెలసిన బిష్మశంకరు,శ్రీ బీరమయ్య జాతరకు టేకులగూడెం ఆలయ ఉత్సహ కమిటీ,గ్రామస్తులు జాతర పనులను ప్రారంభించారు. శ్రీ బీరమయ్య దేవుడు గుట్టపై వెలవడంతో దేవాలయంనకు వెళ్లి మొక్కులు తీర్చుకొనుటకు భక్తులకు కాలి బాటను,జాతర ప్రాంగాణంలో ఎండిన ఆకులను శుభ్రం చేశారు. తెలంగాణ,సీజీ, మహారాష్ట్ర అను మూడు రాష్ట్రల నుండి భక్తులు ప్రతి సంవత్సరం వస్తుండడంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చాలువ పందిల్లు ఏర్పాట్లు చేస్తున్నారు.



## భువనగిరిలో హృదయ విధారక ఘటన....

**-4 ఏళ్ల బాబుపై కుక్క దాడి...**

**-కన్ను గుడ్డు బయటపడేంత తీవ్రంగా కరిసిన కుక్క...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 26** భువనగిరి పట్టణంలో చిన్నారిపై కుక్క దాడి చేసిన ఘటన కలకలం రేపింది. భూగబట్ల శ్రావణి , రాహుల్ తారకరామారావు దంపతుల 4 ఏళ్ల కుమారుడిపై కుక్క దాడి చేసి కన్ను గుడ్డు బయటపడేంత తీవ్రంగా గాయపరిచింది. మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి వెంటనే స్పందించి , చిన్నారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నీలాఫర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారి చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల సమస్యపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. మున్సిపాలిటీ ద్వారా స్ట్రే డాగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలి. పిల్లల భద్రత కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు వెంటనే స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## మున్సిపల్ పాలకవర్గ అత్యవసర సమెవేశం..



**-32 అంశాలకు ఆమోదం...**

**జమ్మికుంట, మార్చి 26( మన వార్త ప్రతినిధి ):**జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం అత్యవసర సమావేశం కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన వేసవి కాలంలో నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు బోర్ ల మరమ్మత్తు, వాటర్ ట్యాంక్ ల ఏర్పాటు, పారిశుధ్యశీ, వాటర్ సప్లై , ఆఫీస్ సిబ్బంది 2026-27 ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపు,పట్టణంలోని పార్క్ లలో లైటింగ్ ఏర్పాటు , స్ట్రీట్ లైట్స్ కోనుగోలు , హమాలి సంఘశీ కార్మికులకు టాయిలెట్ బ్లాక్ ఏర్పాటు చేయుట వంటి 32 అంశాలను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు తెలిపిన వార్డులలో ఉన్న సమస్యలను, పారిశుధ్య కార్మికులు వార్డుకు ఇద్దరు కాకుండా మూడు వార్డుల కార్మికులను ఒకే సారి గ్యాంగ్ వర్క్ కేటాయించి వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లి, వార్డులలో పేరుకుపోయిన ప్రతి సమస్యను పాలకవర్గం సమక్షంలో పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ముంతాజ్ అలీ ఎ డి అహ్మద్ , మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ. రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక ,సీనియర్ అసిస్టెంట్ వాణి, ఆర్ ఐ భాస్కర్ ఎస్ ఐ మహేష్ , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.


## ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదు..



**-ఇంచార్జి ప్రణవ్...**

**జమ్మికుంట/హుజూరాబాద్,మార్చి26( మన వార్త ప్రతినిధి):**ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏరోజు చేయబోదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ రద్దు కోసం అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు సంఘీభావం తెలుపుతూ గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. కాసేపు వారితో కలిసి దీక్షస్థలిపై కూర్చున్నారు. ఈ సమస్యకు ప్రణవ్ వారధిగా ఉండి పరిష్కారం చూపెట్టాలని అఖిలపక్ష నాయకులు కోరారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై వివరించామని ప్రజలకు హాని చేసే ఏ పనిని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒప్పుకోదని,డంపింగ్ యార్డు వలన ప్రజలకు తలెత్తే సమస్యలను అధికారులకు వివరించామని,వివిధ కార్పొరేషన్,మున్సిపల్ నుండి వచ్చే చెత్త వలన చెడు పరిమాణాలు ఎదురవుతాయని అన్నారు. హుజూరాబాద్ డంపింగ్ యార్డు వద్దని జనాలు నివాసం లేని చోట నిర్మించుకోవాలని సూచించమని అన్నారు. ఈ ప్రతిపాదన 2022 లోనే చేశారని అప్పుడే అప్పటి నాయకులు అడ్డుకుంటే ఈ పరిస్థితి ఉండబోయేదని అన్నారు. ఈ సమస్య పార్టీలకు అతీతంగా సామరస్యంగా హుజూరాబాద్ భవిష్యత్ కోసం కృషి చేయాలని,దీనికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలోపల శునకాల సంచారం..




**- లడ్డు ప్రసాదాలు చేస్తున్నా వాటి ప్రక్కనే కుక్కలు...**

**- భయాందోళనలో భక్తులు...**

**జమ్మికుంట, మార్చి 26 ( మన వార్త ప్రతినిధి):**అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇళ్ళందకుంట శ్రీ సీతారాముల దేవాలయంలో శునకాల సంచరిస్తున్నాయి. ఆలయ అధికారులు,పాలకమండలి ఆద్వర్యంలో బ్రహోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆలయం లోపలికి శునకాల ప్రవేశించి ఆలయంలో సంచరిస్తూన్నా ఆలయ కమిటీ,అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. శునకాలను చూసి భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్నచోట కుక్కల వల్ల ఎవరికైనా అపాయం జరిగితే ఎవరు బాధ్యులని దేవాలయానికి వచ్చిన భక్తులు వాపోయారు. కరిస్తే ఆసుపత్రి చుట్టూ తిరగాల్సి వస్తుందని భయపడుతూ శ్రీరామచంద్ర మూర్తిని దర్శించుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే దేవస్థానానికి వచ్చిన భక్తులు తీసుకున్న లడ్డులో దోమ ప్రత్యక్షం కావడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రక్కనే లడ్డు ప్రసాదాలు చేస్తున్నారు, వాటి ప్రక్కనే కుక్కలు తిరుగుతున్నా లడ్డు తయారీ నిర్వాహకులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఆలయం లోపలికి కుక్కలు ప్రవేశించకుండా అధికారులు,కమిటీ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



## హుజురాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**- అధ్యక్షుడిగా కేసరి శేషయ్య విజయం...**

**హుజురాబాద్,మార్చి 26( మన వార్త ప్రతినిధి ):**స్థానిక బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారశీ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మొత్తం 125 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, ఎన్నికల అధికారులు జోజుల ప్రవీణ్ కుమార్, గురాల వెంకట్ కుమార్, బాగోతు కుమారస్వామి ఫలితాలను వెల్లడించారు. అధ్యక్షుడుగా కేసరి శేషయ్య (63 ఓట్లు) తన సమీప ప్రత్యర్థి పై విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా పాక జ్యోత్స్న దేవి 85 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడుగా రాజేష్ పిట్టాల (84 ఓట్లు), జాయింట్ సెక్రటరీగా యెంగాల లింగమూర్తి (47 ఓట్లు), క్రీడా & సాంస్కృతిక కార్యదర్శిగా మోరే కళ్యాణ్ (74 ఓట్లు), జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా యాస్మిన్ (66 ఓట్లు) వచ్చాయి. ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ముగియడంతో నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు అభినందించారు.

## విద్యుత్తు కార్మికులు నిరసన..





**జమ్మికుంట, మార్చి 26( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ యూనియన్ జే ఏ సీ పిలుపు పిలుపు మేరకు కార్మికులు అన్ని డివిజన్ కార్యాలయాల ముందు ధర్నా చేపట్టారు. అందులో భాగంగా గురువారం హుజురాబాద్ డివిజన్ కార్యాలయంలో ముందు ధర్నా చేశారు. ఆర్టిసన్ కార్మికులకు ఏ పి ఎస్ ఇ బీ రూల్స్ వర్తింపచేయాలి, అనుమ్యాన్ కార్మికులను ఆర్టిసన్ గా గుర్తించాలి,పిసురేటు కార్మికులకు జీ ఓ 11 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలి, విధుల్లో చనిపోయిన కార్మికుని కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్టిసన్ కార్మికులు పంజలా శ్రీనివాస్, ఉప్పల్ రవి, అనుమ్యాన్ కార్మికులు వెంకటేష్, శివ, రవి శ్రవణ్, రాజు, శ్రీను, రాజు, పాల్గొని మాట్లాడారు. ఈ సంస్థ లో గత 15-20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాము మాలో కొంత మంది కార్మికులు విద్యుత్ షాక్ కు గురై చనిపోవడం జారిగిందని గుర్తు చేశారు. ఉద్యోగం భద్రత లేదు, కావునా యాజమాన్యం, మరియు ప్రభుత్వం వెంటనే మా న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరారు. ధర్నా లో హుజూరాబాద్ డివిజన్ పరిధి లో ఉన్న అందరూ ఆర్టిసన్ కార్మికులు, మరియు అన్ని సెక్షన్ లలో ఉన్న అందరూ అనుమ్యాన్ కార్మికులు, ఎస్ పి ఎం కార్మికులు, పిసురేటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సన్నగా ఉన్నా ప్రమాదం అంతర్గత కొవ్వుతో కిడ్నీలకు ముప్పు



**డెస్క్:** శరీర బరువు సాధారణంగా ఉండటం ఆరోగ్యానికి సూచికగా భావించే సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతున్నా, ఆధునిక జీవనశైలిలో అది సరిపోదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బయటకు సన్నగా కనిపించినప్పటికీ, శరీరంలో అంతర్గతంగా చేరే విస్సెరల్ కొవ్వు అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతోంది. ముఖ్యంగా కాలేయం, ప్యాంక్రియాస్, కిడ్నీల చుట్టూ చేరే ఈ కొవ్వు ఇన్ఫ్లమేషన్‌ను పెంచి అవయవాల పనితీరును దెబ్బతీస్తుంది. వైద్యుల ప్రకారం ఈ పరిస్థితిని "థిన్-ఫ్యాట్ ఫెనోటైప్"గా పిలుస్తారు. అంటే బరువు తక్కువగా ఉన్నప్పటికీ, శరీరంలో కొవ్వు శాతం అధికంగా ఉండటం. విస్సెరల్ కొవ్వు పెరగడం వల్ల ఇన్సులిన్ రెసిస్టెన్స్, రక్తపోటు, దీర్ఘకాలిక ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యలు వస్తాయి. ఇవి క్రమంగా కిడ్నీల్లోని సూక్ష్మ ఫిల్టర్లను దెబ్బతీసి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులకు దారితీస్తాయి. ముఖ్యంగా దక్షిణాసియా ప్రజల్లో జన్యుపరమైన కారణాల వల్ల తక్కువ బీఎంఐ ఉన్నప్పటికీ ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకుండా ఈ సమస్య నిశ్శబ్దంగా కొనసాగడం వల్ల ప్రమాదం మరింత పెరుగుతోంది. అందుకే కేవలం బీఎంఐ ఆధారంగా ఆరోగ్యాన్ని అంచనా వేయడం సరిపోదని నిపుణులు సూచిస్తున్నారు. నడుము కొలత, నడుము-ఎత్తు నిష్పత్తి, బాడీ కంపోజిషన్ వంటి పరీక్షలు చేయించుకోవడం అవసరం. అలాగే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, కిడ్నీ ఫంక్షన్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవడం ద్వారా ప్రారంభ సంకేతాలను గుర్తించవచ్చు. విస్సెరల్ కొవ్వును తగ్గించడానికి జీవనశైలిలో మార్పులు కీలకమని వైద్యులు సూచిస్తున్నారు. రెగ్యులర్ వ్యాయామం, ముఖ్యంగా కండరాల పెరుగుదలకు ఉపయోగపడే వ్యాయామాలు చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం అవసరం. తృణధాన్యాలు, ప్రోటీన్, కూరగాయలు, పండ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా శరీర సమతుల్యత మెరుగవుతుంది. ప్రాసెస్డ్ ఆహారం, అధిక ఉప్పు, చక్కెరలను తగ్గించడం, తగినంత నీరు తాగడం, నిద్ర, ఒత్తిడి నియంత్రణ పాటించడం ద్వారా కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సన్నగా ఉండటం మాత్రమే ఆరోగ్యానికి ప్రమాణం కాదని, శరీర నిర్మాణం మరియు జీవనశైలి కీలకమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

## వేసవిలో నానబెట్టిన విత్తనాలు శరీరానికి సహజ శక్తి




**డెస్క్:** వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరం చెమట ద్వారా ఎక్కువ ద్రవాలను కోల్పోతుంది. అందువల్ల హైడ్రేషన్‌తో పాటు సరైన పోషకాహారం తీసుకోవడం చాలా అవసరం. నీరు తాగడం ముఖ్యమే అయినప్పటికీ, కొన్ని విత్తనాలను నీటిలో నానబెట్టి తీసుకోవడం ద్వారా అదనపు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. నీటిలో నానిన విత్తనాలు జెల్‌లా మారి సులభంగా జీర్ణమవుతాయి. వీటిలో ఫైబర్, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతో శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. వేసవిలో ఎక్కువగా ఉపయోగించే విత్తనాలలో చియా, సబ్జా విత్తనాలు ముఖ్యమైనవి. ఇవి నీటిలో నానబెట్టినప్పుడు తేమను నిల్వచేసే గుణం కలిగి ఉండి శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. ఫైబర్, ఓమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా ఎక్కువసేపు ఆకలి వేయకుండా కూడా సహాయపడతాయి. అలాగే సబ్జా విత్తనాలు శరీరాన్ని చల్లగా ఉంచే గుణం కలిగి ఉండి, వేసవి పానీయాలలో విస్తృతంగా ఉపయోగిస్తారు. అవిసె గింజలు, మెంతులు కూడా ఆరోగ్యానికి మేలు చేసే విత్తనాలు. అవిసె గింజలు ఓమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్లతో నిండి ఉండి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మెంతులను రాత్రంతా నానబెట్టి ఉదయం తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి మెటాబాలిజాన్ని పెంచి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. నువ్వులు చిన్నవైనా పోషకాలలో పెద్దవి. కాల్షియం, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో సమృద్ధిగా ఉంటాయి. నానబెట్టిన తర్వాత ఇవి జీర్ణానికి సులభమవుతాయి. సలాడ్లు, అల్పాహారం, స్మూతీలలో వీటిని చేర్చుకోవచ్చు. చియా, సబ్జా, అవిసె, మెంతులు, నువ్వులు వంటి విత్తనాలను మితంగా తీసుకుంటే శరీరానికి సమగ్ర ఆరోగ్యం లభిస్తుంది. అయితే అధికంగా తీసుకుంటే సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున సమతుల్యంగా వినియోగించడం అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

## ఇళ్ళందకుంటలో గరుడవాహన ఏర్పాటు...

**-అంబేద్కర్ వాదులు,విగ్రహ నిర్వాహకులు మధ్య తోపులాట...**

**-ఏసిపి జోక్యంతో గొడవ సద్దుమణిగింది...**



**ఇళ్ళందకుంట,మార్చి 26( మన వార్త ప్రతినిధి):** ఇళ్ళందకుంట మండలకేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ముందు ఉన్న సర్కిల్ వద్ద గురువారం రాత్రి గరుడ వాహనాన్ని పెట్టగా,అంబేద్కర్ వాదులు అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని ఇరువురి మధ్య తోపులాటకు దారి తీసింది. ఇరువురి మధ్య పోలీసుల జోక్యంతో సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పడంతో సద్దుమణిగింది. అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని మేము గతంలోనే నిర్ణయించుకున్నామని అంబేద్కర్ వాదుల వాదన,2014లో నే మేము దేవుని ప్రాంగణంలో దేవునికి సంబంధించినవి పెట్టాలని మేము నిర్ణయించుకున్నామని స్థానిక హిందువులు వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఫ్లెక్సీ ఉండాలని అంబేద్కర్ వాదులు, గరుడ వాహనాన్ని ఉంచాలని హిందువులు ఇరువురి వాదన మద్య గొడవ కొనసాగుతూనే ఉండడంతో ప్రస్తుతానికి చర్చనీయాంశంగా మారుతుంది. ఈ గొడవ ఎటువైపు దారి తీస్తుందో అని స్థానికులు చర్చించుకుంటున్నారు. సద్దుమనగని గొడవలో బిజెపి నాయకులు రావడంతో మరింత ఉద్రుక్తంగా మారింది దీంతో అంబేద్కర్ విగ్రహాన్ని తప్ప అక్కడ ఎటువంటి విగ్రహం ఉన్న వేము ఊరుకునేది లేదు దళితుల దేవుడైన అంబేద్కర్ ని అవమానిస్తున్నారని బిజెపి నాయకులపై అంబేద్కర్ వాదులు విరుచుకుపడ్డారు. ఏసిపి మాధవి,రూరల్ సీఐ, ఎస్సై ఘటన స్థలానికి చేరుకుని విషయం తెలుసుకున్నారు. ఉత్సవాలు ముగిసేవరకు గరుత్మంతుని విగ్రహం పెట్టుకోమని ఏసిపి అనుమతి ఇవ్వడం ఆలయ నిర్వాహకులు సమ్మతించడంతో గొడవ సద్దుమణిగింది.



## రాత్రి జాజికాయ తీసుకుంటే శరీరానికి సహజ శాంతి, ఆరోగ్యానికి మేలు



**డెస్క్:** వంటల్లో రుచి, సువాసన కోసం ఉపయోగించే జాజికాయ ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను అందించే సహజ ఔషధంగా గుర్తింపు పొందుతోంది. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు కొద్దిగా జాజికాయ తీసుకోవడం వల్ల శరీరానికి విశ్రాంతి లభించడమే కాకుండా, నిద్ర నాణ్యత కూడా మెరుగవుతుందని నిపుణులు చెబుతున్నారు. జాజికాయ జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా సహాయపడుతుంది. రాత్రి సమయంలో దీన్ని తీసుకోవడం వల్ల శరీరం సాంత్వన పొందుతూ, నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. నిద్రలేమితో బాధపడేవారికి ఇది సహజ పరిష్కారంగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉన్న యూజెనాల్ వంటి సమ్మేళనాలు కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో వాపును తగ్గించి కణాలను రక్షిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణలో కూడా ఇది కొంతవరకు సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. జాజికాయకు బ్యాక్టీరియా వ్యతిరేక గుణాలు ఉండటంతో నోటి దుర్వాసనను తగ్గించి, దంత ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉపయోగపడుతుంది. అయితే దీనిని పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవడం ఎంతో ముఖ్యమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధికంగా తీసుకుంటే దుష్ప్రభావాలు కలగవచ్చు. కాబట్టి రోజువారీ ఆహారంలో కొద్దిగా జాజికాయను చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# కుండీలో పచ్చిమిర్చి


## మొక్కలు తళతళలాడాలంటే ఈ చిట్కాలు తప్పనిసరి



**డెస్క్:** ఇంటి వద్దే కుండీలలో పచ్చిమిర్చి మొక్కలను పెంచడం ప్రస్తుతం చాలా మంది అలవాటు చేసుకుంటున్నారు. అయితే సరైన సంరక్షణ లేకపోతే మొక్కలు బలహీనంగా మారి దిగుబడి తగ్గిపోతుంది. నిపుణుల సూచనల ప్రకారం కొన్ని సులభమైన పద్ధతులను పాటిస్తే పచ్చిమిర్చి మొక్కలు ఆరోగ్యంగా పెరిగి కాయలతో నిండిపోతాయి. పచ్చిమిర్చి మొక్కలకు రోజుకు కనీసం 5 నుంచి 7 గంటలు సూర్యరశ్మి అవసరం. సరిపడా వెలుతురు లేకపోతే మొక్కలు పెరిగినా పూలు, కాయలు రావు. అలాగే నీరు పోయేటప్పుడు జాగ్రత్త అవసరం. మట్టి ఎండినప్పుడు మాత్రమే నీరు పోయాలి. నీరు ఎక్కువైతే వేర్లు కుళ్లిపోవడం, తక్కువైతే మొక్క ఎండిపోవడం జరుగుతుంది. కుండిలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ సదుపాయం ఉండాలి. మొక్కలకు పోషకాలు అందించడానికి ఆర్గానిక్ ఎరువులు ఉపయోగించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. వారానికి ఒకసారి కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ ఇవ్వడం ద్వారా మొక్కల పెరుగుదల మెరుగవుతుంది. అలాగే బనానా తొక్కల నీరు, మజ్జిగ ద్రావణం వంటి సహజ ఎరువులు కూడా ఉపయోగకరంగా ఉంటాయి. మొక్కలో పాత ఆకులు, బలహీన కొమ్మలను తొలగించడం ద్వారా కొత్త కొమ్మలు పెరిగి ఎక్కువ పూలు వస్తాయి. పురుగుల సమస్య తలెత్తితే నీమ్ ఆయిల్ లేదా సబ్బునీటితో స్ప్రే చేయడం ద్వారా నియంత్రించవచ్చు. ఈ విధంగా సరైన సంరక్షణ తీసుకుంటే ఇంటి కుండీలలోనే పచ్చిమిర్చి మొక్కలు పచ్చగా పెరిగి మంచి దిగుబడి ఇస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.

# శ్రీరామనవమి కానుకగా

## 'వాల్మీకి రామాయణం' ఫస్ట్ లుక్ విడుదల




**హైదరాబాద్,** భారతీయ మహాకావ్యం రామాయణంను వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు రూపొందుతున్న వాల్మీకి రామాయణం చిత్రం నుంచి ఫస్ట్ లుక్ విడుదలైంది. శ్రీరామనవమి సందర్భంగా విడుదలైన ఈ పోస్టర్ సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత దర్శకురాలు భావనా తల్వార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భక్తి, భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా రూపొందించిన ఫస్ట్ లుక్‌లో శ్రీరాముడి పాదాలను ప్రతిబింబించడం విశేషం. "పర్వతాలు ఉన్నంతకాలం, నదులు ప్రవహించినంతకాలం రామాయణం జీవిస్తుంది" అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో పోస్టర్ విడుదల చేశారు. చాలా సంవత్సరాల విరామం తర్వాత భావనా తల్వార్ మళ్లీ మెగాఫోన్ పట్టడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ అందిస్తుండగా, బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సౌండ్ డిజైన్‌ను రసూల్ పూకుట్టి అందిస్తున్నారు. కథను ఆనంద్ నీలకంఠన్, చంద్రప్రకాష్ ద్వివేది కలిసి అందిస్తున్నారు. ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# వైభవ్ బర్త్‌డే వేడుకలు..



**గౌహతి,** వైభవ్ సూర్యవంశీ అనే యువ సంచలనం మార్చి 27న తన 15వ పుట్టినరోజును జరుపుకోబోతున్నాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ఒక్క రోజు ముందు జరగనున్న ఈ వేడుకలు అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరుగనున్నాయి. రాజస్థాన్ రాయల్స్ జట్టుతో కలిసి ఉన్న వైభవ్, జట్టు సభ్యుల సమక్షంలోనే ఈ వేడుకల్లో పాల్గొననున్నాడు. గౌహతిలోని బర్సాపరా స్టేడియంలో మార్చి 30న జరగనున్న తొలి మ్యాచ్ కోసం జట్టు ఇప్పటికే అక్కడికి చేరుకుంది. దీంతో వరుసగా రెండో ఏడాది తన పుట్టినరోజును ఫ్రాంచైజీతోనే జరుపుకోవడం విశేషంగా మారింది. గత సీజన్‌లో కేవలం 14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన ఈ యువ ఆటగాడు తన బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. కొన్ని మ్యాచ్‌లలోనే దూకుడైన ఆటతీరుతో భారీ పరుగులు చేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ముఖ్యంగా తక్కువ బంతుల్లో శతకం సాధించడం అతని ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. ఈసారి కూడా వైభవ్ సూర్యవంశీ లక్ష్యం పెద్దదే. రాజస్థాన్ రాయల్స్‌కు టైటిల్ అందించడమే కాకుండా, క్రిస్ గేల్ పేరిట ఉన్న భారీ స్కోరు రికార్డును బద్దలు కొట్టాలని సంకల్పంతో ఉన్నాడు. బర్త్‌డే సంబరాల అనంతరం వెంటనే ప్రాక్టీస్ ప్రారంభించనున్న వైభవ్, ఈ సీజన్‌లో మరిన్ని రికార్డులు సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. ఐపీఎల్ ప్రారంభంతో పాటు ఈ చిన్న వయస్కుడి పుట్టినరోజు కావడంతో రాజస్థాన్ జట్టులో పండగ వాతావరణం నెలకొంది. అభిమానులు కూడా ఈ యువ తార మరోసారి ఎలా మెరిసిపోతాడో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# బ్యాండ్ మేళం' మూవీ రివ్యూ..




**హైదరాబాద్,** గతంలో కోర్ట్ సినిమాతో ఆకట్టుకున్న యంగ్ జంట హర్ష్ రోషన్, శ్రీదేవి ఆపల్ల మరోసారి కలిసి నటించిన తాజా చిత్రం బ్యాండ్ మేళం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కోన వెంకట్ వంటి అనుభవజ్ఞుడైన రైటర్ కూడా ఈ ప్రాజెక్ట్‌తో జతకట్టడంతో అంచనాలు పెరిగాయి. అయితే సినిమా ఆ అంచనాలను అందుకుందా లేదా అనేది ఇప్పుడు చూద్దాం. కథ:తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో గిరి (హర్ష్ రోషన్), తన మేనమామ కూతురు రాజీ (శ్రీదేవి ఆపల్ల)పై చిన్ననాటి నుంచి ప్రేమ పెంచుకుంటాడు. కాలక్రమేణా వారి కుటుంబ పరిస్థితులు మారిపోతాయి. గిరి నిర్లక్ష్యంగా జీవిస్తుంటే, రాజీ చదువులో ముందుకు సాగుతుంది. ప్రేమ, ఆత్మగౌరవం, జీవిత లక్ష్యాల మధ్య గిరి ఎలా మారాడు? చివరకు తన ప్రేమను గెలుచుకున్నాడా? అన్నదే కథ. కథనం:సినిమాకు ప్రధాన మైనస్ పాయింట్ అవుట్‌డేటెడ్ స్టోరీ. కొత్తదనం లేకుండా సాగిన కథనం ప్రేక్షకుడిని పెద్దగా ఆకట్టుకోదు. ఎమోషనల్ కనెక్ట్ లేకపోవడం, బలహీనమైన స్క్రీన్‌ప్లే కారణంగా సినిమా ఎక్కడా పట్టు సాధించలేదు. ముఖ్యంగా 'బ్యాండ్' కాన్సెప్ట్‌ను జస్టిఫై చేయడానికి తరచూ వచ్చే సీన్స్ కూడా బోర్ ఫీలింగ్ తెప్పిస్తాయి. నటీనటులు:హర్ష్ రోషన్ ఈసారి మాస్ అవతార్‌లో కనిపించినా, అతని క్యారెక్టర్ కొంత ఓవర్‌గా అనిపిస్తుంది. శ్రీదేవి ఆపల్ల తన పాత్రకు తగినంతగా నటించినా, ఆమెకు పెద్దగా స్కోప్ లేదు. సాయికుమార్ వంటి అనుభవజ్ఞులు తమ పాత్రలకు న్యాయం చేశారు. టెక్నికల్ విభాగం:సంగీతం ఈ సినిమాకు కీలకం కావాల్సి ఉన్నా, విజయ్ బుల్గానిన్ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పెద్దగా ప్రభావం చూపలేదు. సినిమాటోగ్రఫీ ఓకే అనిపించినా, ఎడిటింగ్ వీక్‌గా ఉంది. నిర్మాణ విలువలు మాత్రం బాగున్నాయి. తీర్పు:మొత్తానికి, మంచి కాన్సెప్ట్ ఉన్నప్పటికీ, బలహీనమైన కథనం కారణంగా బ్యాండ్ మేళం ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విఫలమైంది.

# ఓపెనింగ్ వేడుక రద్దు...



**బెంగళూరు,** భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ప్రతి ఏడాది జరిగే ప్రారంభోత్సవ వేడుకలను ఈసారి రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మార్చి 28న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య తొలి మ్యాచ్ చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. అయితే ఆడంబరమైన ఓపెనింగ్ కార్యక్రమాలు లేకుండానే ఈసారి టోర్నీ ప్రారంభం కానుంది. గత ఏడాది ఇదే స్టేడియం వెలుపల జరిగిన విషాద ఘటనే ఈ నిర్ణయానికి కారణమైంది. ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పలువురు అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. వారి జ్ఞాపకార్థం, కుటుంబాలకు గౌరవం తెలుపుతూ ఎటువంటి వినోద కార్యక్రమాలు నిర్వహించకూడదని బోర్డు నిర్ణయించింది. అయితే ప్రారంభ వేడుకలు లేకపోయినా, సీజన్ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రణాళికలు రూపొందిస్తోంది. మే 31న జరిగే ఫైనల్ మ్యాచ్ సందర్భంగా గ్రాండ్ క్లోజింగ్ సెర్మనీ నిర్వహించనున్నట్లు సమాచారం. ఇక తొలి మ్యాచ్‌పై కూడా ఆసక్తి నెలకొంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతుండగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా గట్టి పోటీ ఇవ్వాలని చూస్తోంది. వర్షం ప్రభావం ఉండే అవకాశం ఉన్నప్పటికీ, అభిమానులు ఈ పోరుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com